

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 25 | ఆగస్టు | 2025 | పేజీలు : 17


# అసలు ఏం జరుగుతోంది.. అవినీతి అధికారులపై జిల్లా ఎస్పీ మౌనమేల..



నాడు జగదీష్..నేడు రాజేష్

వరుస ఏసీబీ ట్రాప్ లతో జిల్లా పోలీస్ శాఖ లో కలవరం

ఎస్పీ సంకల్పాన్ని నీరుగారుస్తున్న అవినీతి అనకొండలు

సుప్తావస్థలో ఇంటెలిజెన్స్, టాస్క్ పోర్స్,స్పెషల్ పోలీస్ శాఖకు అవినీతి మరక

ఏడాది లో అనిషా కు చిక్కిన ఇద్దరు

నానాటికి ఖాఖీల్లో పెరుగుతున్న అవినీతి జలగలు

గాడితప్పిన పోలీసు శాఖా పరువుకి భంగం

2 లో

# జనహిత యాత్ర



నేడు వర్థన్న పేట నియోజకవర్గంలో మీనాక్షి నటరాజన్ పర్యటన

హాజరుకానున్న టిపిసిసి చీఫ్, ఉమ్మడి జిల్లా మంత్రులు

పాదయాత్ర, శ్రమదానంలో పాల్గొనేందుకు నాయకుల ప్రణాళికలు

పాదయాత్ర ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించిన ఎమ్మెల్యే, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , ఆగస్టు 24, మేజర్ న్యూస్..** కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడమే లక్ష్యంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ నేడు సోమవారం వర్థన్నపేట నియోజకవర్గంలో పాదయాత్ర చేయనున్నారు. ఉమ్మడి జిల్లా కు తొలిసారిగా రానున్న నేపథ్యంలో ఆమె పాదయాత్రను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు పట్టుదలతో ఉన్నా రు. ఆగస్టు 25(నేడు) వర్థన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద మార్కెట్ నుండి పాదయాత్ర ప్రారం భిస్తారు. పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం రాజీవ్ గాంధీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారు. మీనాక్షి నటరాజన్ , టిపిసిసి అధక్ష్యలు , ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ పర్యటన భాగంగా చేపట్టిన జనహిత పాదయాత్ర లో పాల్గొనేందుకు తరలి వస్తున్న కార్యకర్తలకు , నేతలకు అవసరమైన ఏర్పాట్లు ను మిగతా 2లో..

## యూరియా కోసం అన్నదాతల తిప్పలు

444 బస్తాలకు ..వెయ్యి మంది వరకు క్యూ

నిరాశతో వెనుదిరిగిన రైతులు



2 లో

## ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



8 లో







# జనహిత యాత్ర

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేతలు పరిశీలించారు. జనహిత పాదయాత్ర విజయవంతం చేసేందుకు నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈనేపథ్యం లో వారి దృష్టిలో పడేందుకు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారితో పాటు స్థానిక ఎన్నికల బరిలో నిలువాలను కుంటున్న నాయకులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్ర తమ రాజకీయ భవిష్యత్ కు బాటలు వేయాలని కోరుకుంటున్నారు.

దృష్టిలో పడేందుకు....

రాహుల్ గాంధీ కోర్ టీమ్ లో కీలకమైన నాయకురాలిగా ఉన్న మీనాక్షి కి ఢిల్లీలో అధినాయకత్వం వద్ద గట్టి పట్టుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ మండల , జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులు ఆశిస్తున్న వారు ఆమె దృష్టిలో పడేందుకు ఆమె ప్రసన్నం చేసుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. రాష్ట్ర స్థాయి లో కార్పొరేషన్ పదవులు కోరుతున్న వారు మీనాక్షి దృష్టిలో పడేందుకు గట్టి ప్రయత్నాలు చేసుకున్నారు. నేతలు సైతం ఈ పర్యటనను సద్వినియోగం చేసుకునేందుకు ఎవరి ప్లాన్ వారు చేసుకుంటున్నారు.

## యూరియా కోసం అన్నదాతల తిప్పలు



నెక్కొండ ఆగస్టు 24: యూరియా కోసం నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం రైతన్నలు నానా అవస్థలు పడ్డారు. నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా స్టాక్ వచ్చిందని సమాచారం తెలియడంతో ఉదయం ఆరు గంటల నుంచి రైతులు క్యూ లైన్ లో నిలుచున్నారు. కేవలం 444 బస్తాల యూరియా మాత్రమే అందుబాటులో ఉండగా 1000 మంది దాకా రైతులు నిరీక్షించారు. ఓవైపు తక్కువ స్టాకు ఉండడము రైతుల నుంచి డిమాండ్ అధికంగా ఉండడంతో ఎక్కడ ఆందోళన తీవ్రమవుతుందో అన్న అంశాన్ని గుర్తించి పోలీసు యంత్రాంగం రంగ ప్రవేశం చేసింది. ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు రైతులను క్యూలో పెట్టి యూరియా బస్తాల పంపిణీ చేపట్టారు వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. గంటల తరబడి నిరీక్షించిన తమ వరకు రైతులు యూరియా రాలేదని నిట్టూర్చారు. వారిని సముదాయిస్తూ టోకెన్లు పంపిణీ చేశారు. భూమితో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రెండు బస్తాలే అందించడంతో ఎక్కువ మొత్తంలో వ్యవసాయం ఉన్న తము ఎలా నెట్టుకొచ్చేదని కొందరు ఆవేదన చెందారు.



# అసలు ఏం జరుగుతోంది.. అవినీతి అధికారులపై జిల్లా ఎస్పీ మౌనమేల

-అక్కడక్కడ పోలీస్ గ్యారేజ్.. తీరు మారని అధికారులు.

సంబంధం లేని వ్యవహారాల్లో జోక్యం

-పైరవీకారుల తోనే అసలు తంటా..

-అడ్డగోలు లంచాలు ఆ శాఖకు తలనొప్పులు.

-ఉదాసీనత తో కూడిన వ్యవహారమా రాజకీయ ఒత్తిళ్లే కారణమా..

-పోస్టింగ్ ల కోసం ఇచ్చినవి భర్తీ కోసమే నా

-పోలీస్ శాఖ కు మచ్చ తెచ్చేలా కొందరు పోలీస్ అధికారుల తీరు..

-పలు పోలీస్ స్టేషన్లో 'పై'రవీల జోరు

- ప్రక్షాళన చేస్తే నే...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24,,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా పోలీస్ శాఖలో అసలు ఏం జరుగుతుందో పాలుపోకున్నది.జిల్లా ఎస్పీ జిల్లా లో మార్క్ సాధించారు.కొన్ని నెలల నుండి అవినీతి అధికారులపై జిల్లా ఎస్పీ మౌనం ఎందుకు వహిస్తున్నారని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరింత వ్యవహారం చేజారి పోకుండా అవినీతి మరకలున్న అధికారుల తీరుపై జిల్లా ఎస్పీ దృష్టి సారిస్తే ప్రజలకు శాఖ పై గౌరవం పెరిగే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కంచె చేను మేసిన చందంగా జిల్లా పోలీస్ శాఖ లోనీ కొందరి అధికారుల తీరు తయారయ్యిందని,ప్రజలకు సత్వర రక్షణ సేవలు అందించి అండగా ఉండే పోలీస్ శాఖ లో కొందరి అవినీతి బుద్ధి అధికారుల తీరు జిల్లా పోలీస్ శాఖ పరువుకు భంగం కలిగించి మాయని మచ్చని తెచ్చి పెడుతుందన్నారు.జిల్లా లో వరుస దాడులు జరుగుతున్న ఖాకీల్లో నానాటికి అవినీతి జలగలు పెరుగుతున్నాయి.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాలో బెల్లం,గంజాయి, బియ్యం ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపారు. ఎస్పీ సంకల్పాన్ని కొందరు అవినీతి అనకొండలు నీరు కార్చే విధంగా వ్యవహరిస్తు న్నారని పలువురు గుసగుసలాడు తున్నారు.ఫలితంగా ఏడాది కాలంగా జిల్లాలోని ఇద్దరు సీఐ లు ఎసిబి వలకు చిక్కారు. తొర్రూరు సర్కిల్ పరిధిలో బియ్యం వ్యాపారిని లంచం డిమాండ్ చేయడంతో సదరు వ్యాపారి ఏసీబీ అధికారులను సంప్రదించి జగదీశ్ అనే సీఐ నీ ఎసిబి కి పట్టించాడు.అది మరవక ముందే డోర్నకల్ సీఐ రాజేష్ బెల్లం వ్యాపారిని 50 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా 30వేలు తీసుకుంటు శనివారం ఏసీబీ ట్రాప్ చేసింది. బాధితులు ఏసిబీ ని ఆశ్రయిస్తుండడం తో జిల్లా పోలీస్ శాఖ అవినీతి మరకల తో అతలాకుతలం అవుతోంది. ఇంటెలిజెన్స్, టాస్క్ ఫోర్స్,స్పెషల్ పోలీస్ ఫోర్స్ సుప్తావస్థ లో వుండడం సరైన నివేదికలు జిల్లా బాస్ కు అందించక పోవడం తో అడ్డగోలు లంచాలతో ఆశాఖ కు తల నొప్పులు గా మారాయి.మరికొందరు అధికారులు ఠాణాల్లో సంబంధం లేని వ్యవహారాల్లో జోక్యం చేసుకుని పైరవీకారులతో కుమ్మక్కై సెటిల్ మెంట్లు చేస్తూ గ్యారేజ్ నడుపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.రాజకీయ ప్రతినిధులకు పోస్టింగుల కోసం ఇచ్చినవి పోగేసుకునే తాపత్రయం లో భంగపడుతున్నారని వినికిడి.ప్రభుత్వ ఉద్యోగం గగనమైన ప్రస్తుత రోజుల్లో కష్టపడి చదివి ఉద్యోగం సాధించి చిన్న విషయాలపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తు ను ఆఫీసర్ లు చిన్నాభిన్నం చేసుకుంటున్న తీరుపై జిల్లా ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులు ఉదాసీనత ప్రదర్శించకుండా,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఇలాంటి అధికారులపై దృష్టి సారించి మరో ఘటన జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అవినీతి అధికారులను జల్లెడ పడుతూ ఎస్పీ సార్ శాఖా పరమైన చర్యలు తీసుకుంటూ ప్రక్షాళన గావించి గాడి తప్పిన శాఖను సవ్య దిశలో నడుపాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రెడ్డి వర్గంలో ఉన్న పేదల సంక్షేమానికి త్రికరణ శుద్ధితో పని చేయాలి



ఘనంగా రెడ్డి సంక్షేమ పరివార్ 13వ వార్షికోత్సవం..

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి



తొర్రూరు ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య): రెడ్డి వర్గం లో ఉన్న పేదల సంక్షేమం కోసం త్రికరణ శుద్ధితో పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూర్ మండలంలోని రెడ్డి గార్డెన్స్ లో రెడ్డి సంక్షేమ పరివార్, ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించగాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ లుహాజరు కావడం జరిగింది. అనంతరం సమాజ సేవను ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న రెడ్డి సంక్షేమ పరివార్ తరపున, 13 మంది రెడ్డి వితంతువులకు కుట్టుమిషన్లు పంపిణీ చేసి, వారు ఆర్థికంగా మారేందుకు ప్రోత్సాహం కల్పించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 34 మంది పేద రెడ్డి విద్యార్థులకు ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వారికి చేయూతనివ్వడం, విద్యను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయం అని ప్రశంసించారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనాథలు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ద్వారా సమాజం ముందుకు తీసుకెళ్లే మంచి ప్రయత్నం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ పరివార్ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ట్రెజరర్ రవీందర్ రెడ్డి, డా. రాజేందర్ రెడ్డి, అనుమండ్ల దేవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపరిహారం చెల్లించాలి



## నాలుగు గ్రామపంచాయతీ పరిధిలో నష్టం

## రెండు వేల ఎకరాల పంట నష్టపోతున్న రైతులు

## మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి,

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య

తాడ్వాయి ఆగస్టు 24మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సమయంలో రెండవ పంట కోల్పోతున్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు.ఆదివారం మేడారంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగు గ్రామ పంచాయతీల రైతులు ఖరీఫ్ సీజన్ లో వరదలకు గురవుతూ, రబీ సీజన్ లో జాతర సందర్భంగా రెండవ పంట నష్టపోతున్నారు. పంట నష్టపోవడమే కాకుండా అదనంగా జాతర కోసం పార్కింగ్ లు ఏర్పాటు చేయడం వల్ల వరాలు లేకుండా చదును చేయడం వల్ల అదనంగా 15 నుండి 20 వేల రూపాయల వరకు నష్టపోవడం జాతరకు వచ్చే భక్తులు వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు,మద్యం సీసాలు,వాహనాల టైర్ల కింద పడి పగలడం మూలంగా రైతులకు నాట్లు వేసే మహిళలకి గాయాలు అవడం స్థానిక రైతులకు ప్రభుత్వం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు. మేడారం జాతర ప్రాంతంలో పంట నష్టపోతున్న మేడారం,ఊరట్టం ,నార్లపూర్, వెంగలాపూర్ పంటలు నష్టపోయే రైతులు,మేడారం గ్రామంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ చిడం బాబురావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, నార్లపూర్ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క శివరాజ్,వెంగళపూర్ సర్పంచ్ గడ్డం అరుణ,ఊరట్టం మాజీ ఎంపిటిసి సోలం వెంకటేశ్వర్లు, నార్లపూర్ ఎంపిటిసి కుక్కల శ్రీనివాస్,నార్లపూర్ ఉప సర్పంచ్ అజ్మీర రతన్ సింగ్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జీడి బాబురావు,గ్రామ కమిటీ అధ్యక్షులు కాయం ఎల్లయ్య, ఆలం సమ్మారావు,గోపాలపురం సతీష్ చారి,ఆలం కృష్ణార్జున, చిర్ర సంజీవ్ రెడ్డి, వల్లేపు సారన్న,చర్ప చంద్ర శేఖర్,నీలం రాములు, గజ్జెల రాంబాబు,గజ్జెల నర్సయ్య, లకావత్ చంద్రు,నల్లమొక్క లక్ష్మీ సమ్మయ్య,భాస్కర్,మండల యూత్ అధ్యకుడు కోట సురేష్, కోయిలకుంట్ల ప్రసాద్,సంకే ప్రణయ్, ఎనగంటి సూర్య,ఓగులబోయిన సహోదర,జెజ్జరీ నవీన్ దేవులపల్లి వెంకన్న,పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం శ్రావణ మాస బోనాలు ముగిసిన సందర్భంగా ఆదివారం బాలసముద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం, కార్పొరేటర్ రావుల కోమల, నాయకులు పల్లపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ కన్నాయిగూడెం మండల కమిటీ ఎన్నిక



కన్నాయిగూడెం, ఆగస్టు 24(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముత్యాలమ్మ దేవాలయం వద్ద మండలంలో ఉన్న బీసీ ఉప కులాలు కలిసి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ముదురుకోళ్ల బిక్షపతి ని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గూర్రే వుల గ్రామానికి చెందిన తడకల జగన్ ను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మండలం లోని బీసీ ఉపకుల సంఘ నాయకులు, సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో చట్ట సభల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం గా పనిచేస్తామని తెలిపారు.

## అక్రమంగా నిల్వచేసిన యూరియా బస్తాలను సీజ్ చేసిన వ్యవసాయ అధికారి



రాయపర్తి ఆగస్టు24 మేజర్ న్యూస్ సూర్య : యూరియా బస్తాలు దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఓ వ్యక్తి అక్రమంగా 26 బస్తాల యూరియాను నిలువ చేసినట్లు సమాచారం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం ఆదివారం ఆ ఇంటికి వెళ్లి బస్తాలను గుర్తించి సీజ్ చేశారు వ్యవసాయ అధికారి వీరభద్రం తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దొంతర బోయిన యాదగిరి 26 బస్తాల యూరియాను తన ఇంట్లో ఎవరిని తెలవకుండా నిలువ చేసుకున్నారు ఇట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న వ్యవసాయ అధికారి వీరభద్రం తన సిబ్బందితో కలిసి ఆదివారం గ్రామంలోకి వెళ్లి పిఎసిఎస్ డైరెక్టర్ యాదగిరి ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా తన ఇంట్లో నిల్వచేసిన 26 యూరియా బస్తాలు కనిపించాయి వెంటనే వాటిని సీజ్ చేసి యాదగిరి పై 6 ఏ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వీరభద్రం తెలిపారు అక్రమంగా యూరియాను నిలువ చేస్తే కఠిన చర్యలు తప్పవు మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా అక్రమంగా యూరియా బస్తాలను నిలువ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి వీరభద్రం తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా బస్తాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు ఆయన వెంట ఏ ఈ ఓ కావ్య తదితరులు పాల్గొన్నారు

## కవులు సామాజిక నిబద్ధతతో పనిచేయాలి

### ప్రముఖ కవి అన్వర్

### నెక్కొండలో సాగిన పాఖాల కవుల సమ్మేళనం

### ప్రముఖ కవి అన్వర్



నెక్కొండ ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య): కవులు సామాజిక నిబద్ధతతో పనిచేయాలని శాస్త్రీ ఆలోచనలతో ముందుకు సాగాలని ప్రముఖ కవి అన్వర్ అన్నారు. నెక్కొండ మెయిన్ రోడ్ లోని శ్రీనివాస ఎలక్ట్రికల్ అండ్ హోం నీడ్స్ షాప్ యజమాని, కవి శ్రీనివాస్ రాపాక ఇంటి మిద్దె మీద పాఖాల కవుల సమ్మేళనం ఉత్సాహంగా సమతా భావనలతో జరిగింది. ప్రతి నెల పాఖాల కవుల సమ్మేళనంలో భాగంగా ఆదివారం నెక్కొండలో జరుపుకున్నారు. రాపాక శ్రీనివాస్ రాసిన కవితలను కవులు తమదైన శైలిలో సమీక్షించారు. కవులు భావజాల పరంగా శాస్త్రీయంగా, ఆధునికంగా వుండాలని, సామాజిక స్పృహతో, నిబద్దతతో, కమిట్మెంట్ తో వుండాలని, కష్టజీవికి ఇరువైపులా కవి దన్నుగా వుండాలని, దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల,కవి కలం జులిపించాలని, ప్రశ్నించే తత్వంతో పాటు గళాన్ని వినిపించాలని ప్రముఖ కవి అన్వర్ తెలిపారు. పాఖాల కవుల సమ్మేళనం లక్ష్యాలు, ఉద్దేశ్యాలను యువకవి బండారు రాజ్ కుమార్ తెలిపారు. సీనియర్ కవులు శిల్పా జగదీశ్, యాకుబ్ రెడ్డి, లీడ్ ఫౌండేషన్ కాసుల రవికుమార్, డా.తండ హరీష్ కుమార్, చిట్ల ప్రేమ్ కుమార్, వడ్లకొండ దయాకర్, కళ్యాణి కుంజ, కుమార్, శ్రీనివాస్, గన్నోజు ప్రసాద్, ఎలికట్టే శ్రీనివాస్, నాగేశ్వర్, గౌతమ్, నాగరాజు తదితరులు కవిత్వాన్ని వినిపించారు.

### సైన్స్ ఉపాధ్యాయుడు రాజేందర్ పై

## హత్యాయత్నం కేసు నమోదు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఆగస్టు 24 మేజర్ న్యూస్: భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రా జేంద్ప జిల్లా విద్యాశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమో దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ పాలపల్లి అర్బన్ రెసిడెన్షి యల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేంద్ప భూపా లపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, ఈనెల 22 అర్ధరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగుమందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీంతో 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారని పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. రాజేందర్ పై భూపాల పల్లి పోలీస్ స్టేషన్లో సిఐ నరేష్ కుమార్ హత్యాయత్నం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ




నర్సంపేట, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ,బాయర్ కంపెనీ ప్రతినిధులు హితేష్ శర్మ, శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు, బాయర్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 15 నుండి 25 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటను మోగి పురుగు మరియు ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షించుకోవచ్చని తెలిపారు.ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుందని వివరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 30 గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సతీష్, డిస్ట్రిబ్యూటర్ నరేంద్ర కుమార్ మరియు నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

# చలన రంగానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### బార్బరిక్ ప్రీమియర్ షో ప్రారంభించి

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ టౌన్, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: మోహన్ శ్రీ వాస్తవ దర్శకత్వంలో ఆడిదల విజయపాల్ రెడ్డి నిర్మాణంలో తెరకెక్కిన త్రివణదారి బార్బరిక్ చిత్రం ప్రీమియర్ షో ఆదివారం హనుమకొండలోని ఏషియన్ మాల్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కి అభినందనలు తెలియజేస్తూ ఘనవిజయం సాధించాలని కోరుకున్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఇప్పటికే సినిమా రంగానికి పెద్ద పీఠ వేస్తూ, ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సినిమా పరిశ్రమకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి దిల్ రాజు ను చైర్మన్ గా నియమించామని అన్నారు. హనుమకొండ వరంగల్ వేదికగా చిత్రాలను చిత్రీకరించేందుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని ఇక్కడి కళా సంపదను సినిమాల ద్వారా చాటి చెప్పి తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటి చూపాలని కోరారు. స్థానిక శాసన సభ్యుడిగా సినిమా రంగంలో ఇక్కడ కావాల్సిన మౌలిక ఏర్పాట్లు తదితర అంశాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, యువజన నాయకులు తోట పవన్, నటీనటులు ఉదయభాను, సత్యం రాజేష్ ,చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



పరకాల, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో నడికుడ మండలం చర్లపల్లి గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయులు చెల్లిపల్లి ప్రకాష్ రావు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి




ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిశానిర్దేశకులు అని,విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకం అన్నారు. ప్రకాశ్ రావు తన దశాబ్దాల విద్యా సేవలో అనేక తరాలను సన్మార్గంలో నడిపించి, మంచి పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన సేవలు మరువలేనివిఅన్నారు.అలాగే విద్యా రంగ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందని, ప్రతి గ్రామ పాఠశాలకు మౌలిక వసతులు, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చితే సహించేది లేదు



విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలి
మెనూ ప్రకారం భోజనం అందించాలి
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
పాఠశాలల్లో వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
మోడల్ హాస్టల్ బీసీ వసతి గృహం
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

గణపురం రూరల్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చితే సహించేది లేదని ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో చదివే విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం ఆయన గణపురం మండల కేంద్రంలోని మోడల్ హాస్టల్ బీసీ వసతి గృహం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట మోడల్ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు ఏర్పాటుచేసిన భోజన వసతి వివరాలు అడిగి విద్యార్థులకు అందే భోజనం మెనూ ప్రకారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బిసి బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మెను ప్రకారం భోజనం అందుతుందా అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని





విద్యార్థులతో మాట్లాడారు. బీసీ వసతి గృహంలో కూడా భోజనం మెనూ ప్రకారం లేదని ఇన్చార్జ్ వార్డెన్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు వసతి గృహాల్లో పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి



తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్  గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు రేపాక రాజేందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్  జిల్లా నాయకులు దూడపాక శంకర్మండల నాయకులు గంధం ఓదాకర్ పోశాల మహేష్ గౌడ్ రాజ్, మామిండ్ల మల్లేష్ పురోహిత్ గణేష్, దూడపాక పున్నం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు

**పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

హనుమకొండ రూరల్, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఒక యజ్ఞంలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో కూడా నిధులు 46లక్షలు మరియు ఎస్సీపి నిధులు 22లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ధర్మసాగర్ గ్రామంలో 25లక్షలతో సిసి



రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి  మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 73ఏళ్ల వయసులోనూ ప్రతీ రోజు నియోజక వర్గంలో తిరుగుతున్నానని అన్నారు. నేను అవినీతి, అక్రమాలకు పాల్పడనని, ఎవరిదగ్గరైనా ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపించిన ఎమ్మెల్యే పదవికీ రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. గతంలో మీ ఎమ్మెల్యే ఎవరూ అంటే సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ నేను మా ఎమ్మెల్యే మంచి పనులు చేశారు అని గొప్పగా చెప్పుకునే విధంగా నా పనితీరు ఉంటుందని వెల్లడించారు. చౌకబారు వ్యవహారాలకు నేను భయపడను అని, చేతకాని, చావలేని వారిని పట్టించుకోనని పేర్కొన్నారు.  ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తానని అన్నారు.  రాజకీయ విబేధాలను పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 900 కోట్ల నిధులు తీసుకువచ్చానని, ఇది సామాన్య విషయం కాదని, ఉమ్మడి జిల్లాలోనే ఏ నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదని అన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపెండ్యాల గ్రామం రాజకీయ కక్షల వల్ల చాలా నష్టపోయిందని తెలిపారు. ఒక్క ఏడాది కాలంలోనే దాదాపు 6కోట్ల నిధులు ఒక్క పెదపెండ్యాల గ్రామానికే కేటాయించినట్లు వివరించారు. ఇప్పుడు 46 లక్షల కూడా నిధులు, 22లక్షల ఎస్సీపి నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. అతి త్వరలోనే పెద్దపెండ్యాల నుండి చిన్నపెండ్యాల రోడ్డు నిర్మాణం అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ధర్మసాగర్ మాడల్ కాలనిలో 50లక్షల తో సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపెండ్యాల, ధర్మసాగర్ గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా లబ్ధిదారులకు బిల్లులు అందిస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ షాప్ ల ద్వారా పేద కుటుంబాలకు ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు అదనంగా పేర్ల చేర్పులు కూడా చేశామని, కొత్త రేషన్ కార్డు దారులకు సెప్టెంబర్ నెల నుండి ఉచిత సన్న బియ్యం పంపిణి జరుగుతుందని తెలిపారు. అలాగే 9రోజులలోనే 65లక్షల మంది రైతులకు 9వేల కోట్లు అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ, కూడా అధికారులు, తహసీల్దార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఐక్యతకు నిదర్శనం గంగదేవి పల్లి

**ప్రతి గ్రామం గంగదేవి పల్లిని ఆదర్శంగా తీసుకోవాలి**

**గ్రామంలో జరిగిన అబివృద్ధి చూసి ఫిదా**

**గంగదేవిపల్లి గ్రామాన్ని సందర్శించిన గీతం యూనివర్సిటీ విద్యార్థులు**

**ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి జరిగిన తీరు పై పరిశీలన**

**గ్రామంలో జరిగిన అబివృద్ధిని వివరించిన డి టి యం మేనేజర్ కూసం రాజమౌళి**

గీసుగొండ ఆగస్ట్ 24 మేజర్ న్యూస్(సూర్య) గ్రామ ఐక్యతకు నిదర్శనం గంగదేవిపల్లి అని,ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శ గ్రామంగా గంగదేవి పల్లి గ్రామం పేరు సంపాదించడం అభినందనీయమని గీతం యూనివర్సిటీ ప్రోగ్రాం హెడ్ కాశి కృష్ణ,యూనివర్సిటీ విద్యార్థులు పేర్కొన్నారు.ఆదివారం స్టడీ టూర్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రుషికొండ గీతం యూని వర్సిటీ విద్యార్థులు ఆదర్శ గ్రామం గంగదేవి పల్లిలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు కమిటీల పనితీరు గ్రామంలో జరిగిన అభివృద్ధిని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పలు విధుల్లో కలియతిరుగుతు





అబివృద్ధి జరిగిన విధానాన్ని స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీటీఎం మేనేజర్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి మాట్లాడుతూ వాటర్ కంజర్ వేషన్,హెల్త్ అండ్ హైజీన్,విలేజ్ ఇన్ ఫస్ట్ స్ట్రక్చర్స్, ఎనర్జీ అవలేబిలిటీ ఎఫిసెన్స్, మెటీరియల్ అండ్ రిసోర్సెస్, సోషల్ అండ్ కమ్యూనిటీ,గ్రీన్ ఇన్నోవేషన్ మొదలగు అంశాలపై గ్రామానికి సంబంధించిన అభివృద్ధి సమాచం ఇండియన్ గ్రీడ్ కౌన్సిల్ లో ప్లాటినం రేటింగ్ సర్టిఫికెట్ 2016 సంవత్సరంలో వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు తెలిపారు.వెబ్ సైట్ ఆధారంగా గంగదేవి పల్లి అభివృద్ధి పై స్టడీ టూర్ లో భాగంగా గీతం యూనివర్సిటీ విద్యార్థులు గ్రామానికి వచ్చారని పేర్కొన్నారు.అనంతరం గీతం యూనివర్సిటీ ప్రోగ్రాం హెడ్ కాశి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అబివృద్ధి పై ఐజిబిసి వెబ్ సైట్ లో చూసి గ్రామానికి వచ్చినట్లు తెలిపారు.గ్రామం చాలా బాగుందని,ప్రజల ఐక్యత చూస్తే సంతోషంగా ఉందన్నారు.ప్రతి గ్రామం గంగదేవిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలని అన్నారు.



## నూతన డీఈఓకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంఓ

వరంగల్ ఆగస్ట్ 24 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నూతన ఎఫ్ఎసి డీఈవో గా విధుల్లో చేరిన బి.రంగయ్య నాయుడుకు ఏఎంఓ సుజన్ తేజ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్స్ జ్యోతి,బాబ్జి కోఆర్డినేటర్లు,ఏఎస్ సి వేణుగోపాల్, టీఎస్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు రామానుజం,జగదీశ్వర్,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేస్తే అరెస్టులు హేయం

**ఆదివాసీ హక్కుల పోరాట వేదిక కో కన్వీనర్ ఐతు బాపు**

మల్హర్, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి నెలకోల్పాలనే డిమాండ్ తో వరంగల్ అంబేద్కర్ భవనంలో ఆదివారం 24 న నిర్వహించే సభకు అనుమతించకుండా అడ్డుకుని ఆదివాసీ హక్కుల నాయకులను, పౌరహక్కుల, ప్రజా సంఘాల,విరసం ప్రజాఫ్రంట్ నాయకులను పోలీసులు శనివారం అర్ధరాత్రే ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆదివాసీ హక్కుల పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ ఐతు బాపు ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దండకారణ్యంలో కోట్ల విలువ చేసే ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే అమాకులైన ఆదివాసీల పై ఆపరేషన్ కగార్ పేరిట దాడులు చేస్తు దమణకాండను సృష్టిస్తుందని ఆరోపించారు. అడవి పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ బిడ్డల జీవించే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ఆదివాసీల నాయకుల ముందస్తు అరెస్టులను ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

## శోభన్ మృతి ఆదివాసి గిరిజన ప్రజలకు తీరని లోటు

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి**




ములుగు టౌన్, ఆగస్టు 24, (మేజర్ న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ములుగు మండల కమిటీ సభ్యులు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు దబ్బాగట్ల శోభన్ మృతి ఆదివాసి గిరిజన ప్రజలకు, సిపిఎం పార్టీకి తీరని లోటు అని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంక రెడ్డి అన్నారు. ములుగు మండలం జగ్గన్న గూడెం గ్రామంలో ఆదివారం సిపిఎం ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు రత్నం ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన శోభన్ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజనుల సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ఆయా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అధికారుల దృష్టికి తీసుకుపోతూ ఆదివాసి గిరిజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పైన నిరంతరం శోభన్ పని చేసేవాడని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండెబోయిన రవి గౌడ్, రత్నం ప్రవీణ్, రూపు సింగ్, కొండల్ రావు, పాణి, సునీల్, సంతోష్ లతో పాటు గ్రామస్తులు సుమారు 200 మంది పాల్గొన్నారు.

# బిజెపి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

మల్హర్, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ మల్హర్ రావు మండల నూతన కార్యవర్గాన్ని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మంథని నియోజకవర్గ ఇంచార్జీ చంద్రపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి, మంథిని నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు ల ఆద్వర్యంలో శనివారం మంథని లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా అంగజాల రాకేష్, వేమునూరి సతీష్, అజ్మీరా అక్కీరాం నాయక్, ప్రదాన కార్యదర్శి గా తోటపల్లి తిరుపతి రెడ్డి, వెన్నపురెడ్డి తిరుపతిరెడ్డి కోశాధికారిగా గంగాధరి సమ్మయ్య గౌడ్, కార్యదర్శులుగా మల్క కవిత, జంగా నారయణ, తాటికొండ లింగయ్య, గాదనవేన రాజయ్య, పులిగంటి రాజమల్లు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ నిషాన్ పాష లు ఎన్నికైనట్లు తెలిపారు.

# కృష్ణ కాలనీ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి కృష్ణ కాలనీ పద్మశాలి పరపతి సంఘం నూతన కార్య వర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. గౌరవ సలహాదారులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, తౌటం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికల అధికారి బూర రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. కృష్ణ కాలనీ పరపతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎలగొండ రాజేంద్రప్రసాద్, అధ్యక్షులుగా భాగవతం బిక్షపతి, ఉపాధ్యక్షులుగా సామల శ్రీనివాస్, బొద్దుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్డగట్ల శ్రీధర్, సహాయ కార్యదర్శిగా







కుసుమ చంద్రశేఖర్, కోశాధికారిగా కుసుమ కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులుగా చిప్ప సాయిరాం, అందే మురళి, గడ్డం అశోక్ కుమార్, కందగట్ల రాజు, భీమనపల్లి రమేష్, కొండ బత్తిని మార్కండేయ, అంకం నరసయ్య, గౌరవ సలహాదారులుగా తౌటం ప్రభాకర్, గోనె భాస్కర్, కుసుమ సుధాకర్, పేరాల రవి, ప్రచార కార్యదర్శిగా భీమనాథుల సత్యనారాయణ, కుసుమ రాజయ్య న్యాయ సలహాదారులుగా సంఘం రవీందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మరణించిన పద్మశాలి కులస్థులకు రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



పరకాల, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకముందు మల్లక్కపేట ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వైద్య సిబ్బందిని శాలువాతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను

**ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి**
**మేలు చేసే ప్రజాహిత కార్యక్రమాలు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన**
**దొమ్మటి కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రేవూరి**

ప్రశంసిస్తూ, రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగివ్వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.










## బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

నడి కూడ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో చర్లపల్లి వరికోలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులతో సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి అని అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీల లో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన ఏ ఒక్క అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకుల కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ప్రతి ఒక్కరు నీలదీయాలి అని నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి నడి కూడా మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి బిఆర్ఎస్ నాయకుల కి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి ,నందికొండ జైపాల్ రెడ్డి బీముడి నాగిరెడ్డి ,సుధాటి వేంకటేశ్వర్ రావు ,మచ్చ రవీందర్ ,తిప్పర్తి సాంబశివ రెడ్డి మండల యూత్ నాయకులు ముస్కె రాము ,సురాబు శ్రీకాంత్ గుడికందుల శివ రామంచ నరేష్,ఆయా గ్రామ కమిటీ ల అధ్యక్షులు శీలం దేవేందర్ గారు,డైగ రాజు గారు, మాజీ ప్రజాప్రతినిధులు,కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి పరామర్శ



పరకాల, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు తల్లి మృతి చెందగా ఆదివారం బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు. ఆయన వెంటఓబిసి మోర్చా జిల్లా నాయకులు బానాల శ్రీనివాస్, అల్లం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**సిపిఎం పోరాటానికి మద్దతుగా నిలవండి**

**సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్**

కాజీపేట, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం జరిగే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు సాధించుకునేందుకు పార్టీ ఆధ్వర్యంలో పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ సూర్జిత్ నగర్ , న్యూ శాయంపేట్, కందుల బండ మాల గుట్ట ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కారు ఉపేందర్ మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసం మాత్రమే రాజకీయ పార్టీల నాయకులు ప్రజల ఇండ్ల వద్దకు వస్తున్నారని ఓట్లు అయిపోయిన తరువాత ప్రజా ప్రతినిధులుగా మారాక ప్రజలను మర్చిపోతున్నారని దాని ఫలితంగానే ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు



ప్రజలను ఓటు బ్యాంకు గా కాకుండా సమాజంలో మనుషులుగా గుర్తించాలని తెలిపారు. అనేక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ఇండ్ల వద్ద కూడా రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య తీవ్రంగా ఎదురవుతుందని, ఉచిత విద్యుత్ కూడా అందరికీ అందడం లేదన్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కుటుంబాలకు హోల్డర్ అనే ఇంటి నెంబర్లు కేటాయించడం వలన వారు అనేక సంక్షేమ పథకాలకు అర్హులు కాకుండా అవుతున్నారని వెంటనే హోల్డర్ తీసివేసి యజమాని పేరు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 25 సోమవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ప్రజలందరిని సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏం డి షారుపద్దీన్, కే ప్రశాంత్, రజిత, ఎర్ర అజమ్మ , జి రాజమ్మ ఇ వనమాల, శిరీష రాజు, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వినాయక చవితి పండుగ సందర్భంగా పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు.ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి సునీత ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన రెండు వేల వినాయక మట్టి ప్రతిమలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నామన్నారు. పాలకుర్తిలో 300, స్టేషన్ ఘన్పూర్ లో 500 ,కలెక్టర్ కార్యాలయంలో 200, మిగతా ప్రతిమలను జనగామ మున్సిపాలిటీ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆధ్వర్యంలో 1000 వినాయక ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వివిధ రంగుల వినాయక ప్రతిమల ద్వారా వివిధ విషరసాయనాల వలన జలాన్ని శుద్ధి చేసే నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున విధిగా మట్టి ప్రతిమల ను వినియోగించి జల కాలుష్య నివారణకు కృషి చేద్దామన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించ బడుతుందని తెలిపారు. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా ఉంటుందని, ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యా సంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకు గాను 24గంటల హైల్పైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని , ర్యాగింగ్కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు

# సోలార్ అద్భుతమైన శక్తి వనరు



### పునరుత్పాదక ఇంధన రంగానికి కొత్త ఊపిరి

### కరెంట్ ఆదా, పర్యావరణ పరిరక్షణ, తక్కువ నిర్వహణ ఖర్చులు, దీర్ఘ కాలిక ప్రయోజనం

### ప్లాంట్ ఏర్పాటు కు ప్రజలు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: సౌర శక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరెట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు .ప్రభుత్వ భవనాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యా సంస్థల భవనాలు ఇలా ప్రతీ శాఖ కి చెందిన ప్రభుత్వ భవనాల పైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాధనలను సిద్ధం చేస్తున్నామన్నారు ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను ఇప్పటివరకు మూడు మండలాల నుండి వచ్చాయని, మిగతా మండలాల నుండి సంబంధిత అధికారులు రేపటిలోగా నివేదికలను ఇవ్వనున్నారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ లకు ఇచ్చిన ఆదేశాల మేరకు.జిల్లా లో మొత్తం 1248 ప్రభుత్వ భవనాల్లో సోలార్ ఏర్పాటు కి అంచనా వేశామని, 43.58 మెగా వాట్ల విధ్యుత్ ఉత్పత్తి తో 3,55,480 యూనిట్ ల విద్యుత్ వినియోగించుకునేల త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారుదీని వల్ల దాదాపు నెలకు 18 లక్షల రూపాయల కరెంట్ బిల్లు లు ఆదా అవుతుందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు ఒకే తరహాలో నిర్మించినందున వాటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర స్థాయిలోనే డిజైన్ తయారవుతుందన్నారు . సోలార్ ప్లాంట్‌తో పర్యావరణానికి మేలు, పునరుత్పాదక శక్తి లభ్యత, తక్కువ నిర్వహణ ఖర్చులు, విద్యుత్ బిల్లుల్లో ఆదా, దీర్ఘకాలిక పెట్టుబడి ప్రయోజనం ఉందన్నారు. ప్రభుత్వ భవనాల తో పాటు సౌర శక్తి వినియోగించేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థ లు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పన్ను ప్రయోజనాలు వంటి ప్రోత్సాహకాలను అందుకోవాలన్నారు.యూత్ అఫ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ, స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఇప్పటికే ఎర్ర గొల్ల పహాడ్, అజ్మీరా తండా, ఉస్తేపు గూడెం, మణికట్టు గూడెం లో 100 ఇళ్లకు 100 వీధి దీపాలు,జడ్పీ స్కూల్ లో 2 కె డబ్ల్యూ సోలార్ ప్లాంట్ , గ్రామ పంచాయతీ కి 100 వీధి దీపాలు , వాటర్ ట్యాంక్ కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ అలాగే ఓబుళ కేశవపూర్ లో మెయిన్ రోడ్ నుండి ఊరి మొత్తంకి అలాగే స్పెషల్ గా ఎస్సీ కాలనీ కి 100 వీధి దీపాలు, బాలాజీ గుడికి, వెటర్నరి, రైతు వేదిక, పీహెచ్సి, గ్రామ పంచాయతీ, హై స్కూల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, చర్చ్ కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసారు ఇలాగే ప్రజలు ముందుకు రావాలని, సౌరశక్తి ప్లాంట్ నిర్మాణంలో ప్రారంభ పెట్టుబడి తప్ప, ఇతర ఖర్చులు ఏవీ ఉండవని తెలిపారు. సౌర విద్యుత్ ప్లాంట్ శబ్ద కాలుష్యాన్ని ఉత్పత్తి, వ్యర్థాలను ఉత్పత్తి చేయదని పర్యావరణంకు ఎంతో మేలు చేసే సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు మొగ్గు చూపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన్ పథకం కింద గృహాలలో రూఫ్టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ కోసం 1 కె డబ్ల్యూ వ్యవస్థకు రూ. 30 వేలు సబ్సిడీ, 2 కే డబ్ల్యు వ్యవస్థలకు రూ. 60 వేలు మరియు 3 కే డబ్ల్యు లేదా అంతకంటే ఎక్కువ వ్యవస్థలకు రూ. 78 వేలు సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా లో ఇప్పటి వరకు 230 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.





# చర్చిలో ప్రార్థన నిర్వహించిన భూ నిర్వాసితులు



మల్హార్, ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో గత ఎనిమిది సంవత్సరాలుగా ఏమ్మార్ కంపెనీ బొగ్గు వెలికితీత కోసం చేస్తున్న బ్లాస్టింగ్ నివాస గృహాల గోడలు బీటలు వాడుతూ, ఇంటి పై కప్పులు కూలి పడుతుండడంతో , బ్లాస్టింగ్ తర్వాత వచ్చే పొగ భరించలేనంత వాసన వెదజల్లుతూ ఉండడం వలన ఈ ప్రాంతంలో నివసించడం తమ వల్ల కాదంటూ, హైకోర్టును ఆశ్రయించి మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందేనని నిర్వాసితులు రిట్ పిటిషన్ వేశారు. రిట్ పిటిషన్కు స్పందించిన రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు, రెండు నెలల క్రితం డేంజర్ జోన్ లో నివసిస్తున్న భూ నిర్వాసితులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందేనని, భూ నిర్వాసితులకు అనుకూలంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తమ ఆఫిడవిట్ లో హైకోర్టుకు పేర్కొన్నారు.ఆరు నెలల క్రితం,మూడు వారాల గడువు కోరిన జెన్కోసంస్థ న్యాయవాది నేటి వరకు కౌంటర్ దాఖలు చేయలేదు. సోమవారం రోజున భూ నిర్వాసితులు వేసిన రిట్ పిటిషన్ కేసు హైకోర్టు బెంచ్ పై విచారణకు ఉన్నందువలన ఆదివారం తాడిచర్ల గ్రామంలో స్థానిక చర్చిలో తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వశిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి ఆదేశాల మేరకు కమిటీ సభ్యులు చర్చిలో పాస్టర్ సుధాకర్, పాస్టర్ అమ్మ రాణి చే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ ఇందారపు బాలమ్మ, హమాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఇందారపు సమ్మయ్య, కేసరపు రాజమ్మ, కేసారపు ప్రతాప్, కేసరపు అనూష, కేసారపు కృప, ఇందారపు పోచమ్మ ,తాండ్ర శోభ ,తాండ్ర మార్క్, ఇందారపు రాజేశ్వరి, ఇందారపు రవి, పులిపాక మల్లేశ్వరి, పులిపాక మైసయ్య, కొలుగూరి రాజేశ్వరి, కోలగూరి రాజేష్, కొలుగూరి సంపత్, కోలగూరి సమ్మయ్య, ఇందారపు చిన్న లక్ష్మి, ఇందాక ఎల్లయ్య, పులిగాంటి శారద, తోకల పోశయ్య, తోకల సమ్మక్క, తాండ్ర రంజిత్, ఆసంపల్లి రమ, అసంపల్లి క్రాంతి మరియు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర మహోత్సవాలను
# విజయవంతం చేయాలి
### సినీ నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్



గణపురం రూరల్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అసోసియేషన్. స్థాపించి 12సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న పుష్కర మహోత్సవాల ను విజయవంతం చేయాలని సినీనటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. హైద రాబాద్ రవీంద్రభారతిలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పుష్కర మహోత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నటీ నటులు అధిక సంఖ్యలో హాజరై పుష్కర మహోత్సవమ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
### తరిగొప్పుల మండల టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కుమార్



తరిగొప్పుల ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : పార్టీ ఫిరాం ఖంచిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు న్యాయస్థానాల పైన టిఆర్ఎస్ కు పూర్తి నమ్మకం ఉందని తప్పకుండా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఎన్నికల్లో భారీ మెజార్టీతో టిఆర్ఎస్ నాయకులు భారీ మెజార్టీతో గెలుస్తారని వాళ్ళు తెలిపారు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు ఓటమి తప్పదని వాడు తెలిపారు.

# కళగానే ఉన్న ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణం
### టిడిపి కన్నాయిగూడెం మండల ఇన్చార్జి చిలువేరు అన్నమయ్య



కన్నాయిగూడెం, ఆగస్టు 24(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండల కేంద్రంలో నిర్మాణం దశలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంను కన్నాయిగూడెం మండలం తెలుగునాడు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి చిలివేరు అన్నమయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం గత 4సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం 25 లక్షల రూపాయలు వ్యయంతో నిధులు విడుదల చేస్తామని చెప్పి నమ్మబలికి సదర్ కాంటాక్ట్ కు నిర్మాణం పనులు అప్పచెప్పాగా నిర్మాణం దశనుండి స్లాబ్ లెవల్ వరకు వచ్చింది కాగ ఇంతలో అప్పటి రాష్ట ప్రభుత్వం బిల్లులు చెల్లించక నిర్మాణం దశలోనే ఉందని మండల కేంద్ర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు, నేటికీ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19,నెలలు గడుస్తున్నా ఎస్సి కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబందిత అధికారులు స్పందించి నిధులు విడుదల చేసి నిర్మాణం పనులు పూర్తి చేసి మండల కేంద్ర ప్రజలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తెలుగునాడు యువత లేగల నగేష్, వాసంపెల్లి నరేందర్, వాసంపెల్లి ప్రశాంత్, గణేష్, రాజ్ కుమార్, రాహుల్, చిన్న, కలుగూరి నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## సీసీ కెమెరాల ఏర్పాటు లో దాతల సహకారం మరులేనిది
### ఎస్ఐ ముత్యం రాజేందర్



రాయపర్తి,ఆగస్టు 24(మేజర్ న్యూస్ సూర్య): సీసీ కెమెరాల ఏర్పాటు లో దాతల సహకారం మరువలేనిదని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు.ఆదివారం మండలంలోని మైలా రం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, ప్రజల భద్రత,గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు.సీసీ కెమెరాలు గ్రామంలో దోపిడీ,దొంగతనాలు,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కాపాలా ఉంటాయని అన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాలు తగ్గుతాయని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించబడుతాయని అన్నారు.నేరస్తులను పట్టుకోవడం లో సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమైనవి అన్నారు.సీసీ కెమెరాల పరిరక్షణకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వాటి బాధ్యతను గ్రామస్థులకు అప్పజెపడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు రెండు లక్షల రూపాయలు అందించగా వారిని ఎస్ఐ రాజేందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్,అనిల్, నరేష్,గ్రామస్తులు లేతకుల యాదవ రెడ్డి,దేవేందర్,యాదగిరి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలకు హాని చేసే ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవు
### భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు
### అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుడు రాజేందర్ అరెస్టు




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఆగస్టు 24 మేజర్ న్యూస్:విద్యార్థుల ప్రాణాలకు హాని చేసే ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో త్రాగునీటిలో విషపదార్థం కలపిన ఘటనపై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవానాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.దర్యాప్తు ప్రక్రియలో నిందితుడిగా గుర్తించబడిన సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్ ను ఆదివారం అరెస్టు చేసి విచారణ జరిపినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఈ కేసులో ఇతరుల ప్రమేయం ఉన్న అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతోందని డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ మచ్చ సాంబమూర్తి లు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో పనుల జాతర కార్యక్రమం

**కొలహాలంగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు**

**వేలేరు మండలంలో ఘనంగా ప్రారంభం అయిన పనుల జాతర 2025 కార్యక్రమం**

**3కోట్ల 69లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



వేలేరు, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని, తండాను అభివృద్ధి చేయాలి, ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా వేలేరు మండలంలోని పలు గ్రామాలలో 3కోట్ల 69లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి పనుల జాతర కార్యక్రమాన్ని లంచానంగా ప్రారంభించారు. వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామం ఎస్సీ కాలనిలో 25లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, సోడాషపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 25లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, పీచర గ్రామం ఎస్సీ కాలనిలో 33లక్షల 20వేల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, శాలపల్లి గ్రామంలో 12లక్షలతో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి, ఎస్సీ కాలనిలో 16లక్షల 60వేల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, లోక్య తండాలో 2కోట్లతో నిర్మించిన బిటీ రోడ్డు ప్రారంభోత్సవం, 12లక్షలతో అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన, వేలేరు గ్రామంలో 45లక్షల 55వేల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం 3కోట్ల 69లక్షల 35వేల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎస్.డీ.ఎఫ్ ద్వారా 10కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు, ఈ.జీ.ఎస్ ద్వారా 10కోట్ల నిధులతో సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణం అలాగే ఇప్పుడు పంచాయతీ రాజ్ శాఖ నుండి 14కోట్ల నిధులతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుంటున్నట్లు వెల్లడించారు. వేలేరు మండలానికి సంబందించి ఎంపీడివో కార్యాలయం నిర్మాణానికి 1కోటి 50లక్షలు మంజూరు అయ్యాయని, కానీ అవి సరిపోవని ఎంపీడివో కార్యాలయ నిర్మాణానికి సుమారు 4కోట్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు పేర్కొన్నారు. వేలేరు మండలానికి గండి రామారం రిజర్వాయర్ నుండి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చానని, వచ్చే యాసంగి నాటికీ గోదావరి జలాలతో సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. వేలేరు మండలానికి అదనంగా 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. వేలేరు నుండి శాలపల్లి, పీచర, మద్దెలగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం వచ్చే వేసవి వరకు పూర్తి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా లబ్ధిదారులకు బిల్లులు అందిస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ షాప్ ల ద్వారా పేద కుటుంబాలకు ఉచిత సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు అదనంగా పేర్ల చేర్పులు కూడా చేశామని, కొత్త రేషన్ కార్డు దారులకు సెప్టెంబర్ నెల నుండి ఉచిత సన్న బియ్యం పంపిణి జరుగుతుందని తెలిపారు. అలాగే 9రోజులలోనే 65లక్షల మంది రైతులకు 9వేల కోట్లు అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత పాలకులు 15ఏళ్ళు ఎంజాయ్ చేశారని, గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేశారని ఆరోపించారు. పదవులు, పనులు అమ్ముకున్నారని, తాగడం, తినడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కడియం అంటే అభివృద్ధి, నీతి, నిజాయితీ అని స్పష్టం చేశారు. నాకు ఏ వ్యాపకాలు లేవని, వ్యవసాయం లేదు, వ్యాపారం లేదని అన్నారు. నాకున్నది ఒక్కటేనని అది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం మాత్రమేనని తెలిపారు. నాకున్న ఆలోచన అంతా ఏ గ్రామానికి ఎం చేయాలి, పేద ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాలు అందించాలనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మిగతా సమయంలో అందరం కలిసి ప్రతీ గ్రామాన్ని, ప్రతీ తండాను అభివృద్ధి చేసుకోవాలని, అందుకు ప్రతీ ఒక్కరు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్ డివో, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, తహసీల్దార్, ఎంపీడివో, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ ఫోటోగ్రాఫర్ మెరుగోజు సుధాకర్ కు సన్మానం

తరిగొప్పుల ,ఆగష్టు 24 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ మెరుగోజు సుధాకర్ ను ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ వర్క్షాప్, నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం లో సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ జనగామ జిల్లా అధ్యక్షుడు కాముని రాము,జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారులు అమృత ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి యాదగిరి యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శి మెరుగొజు సుధాకర్ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఫోలోజు రాజేష్ తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు పబ్బాజు రామ్ బ్రహ్మాచారి సహాయ కార్యదర్శి బెజ్జరబోయిన అరవింద్ తదితరులు పాల్గొన్నారు .

## దబ్బాకట్ల శోభన్ కుటుంబానికి 12 వేల ఆర్థిక సహాయం అందించిన సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్



ములుగు టౌన్, ఆగస్టు 24, (మేజర్ న్యూస్) : ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన దబ్బగట్ల శోభన్ కుటుంబాన్ని సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు అప్పాజీ ఐలయ్య మాట్లాడుతూ శోభన్ అకాల మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మీనారాయణ, సర్వాపూర్ మాజీ ఉపసర్పంచ్ బాగా రాజు, సల్లూరి గణేష్. ఆవుల ఐలయ్య, గైకాడి అఖిల్, పడాల నందయ్య, ఈక కృష్ణయ్య, జాజ రాజు, గూగులోతూ అంకుష్, గైకాడి సాయి తో పాటు 30 మంది ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనహిత యాత్ర




వర్ధన్నపేట ఆగస్టు 24 (మేజర్ న్యూస్ సూర్య) : జనం కోసమే జనహితయాత్ర అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు అన్నారు. అదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు జరిగే జనహిత యాత్రను విజయవంతం చేయాడానికి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనహిత యాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లనున్నమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యాక్రమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియపరచడం కోసమే జనహిత యాత్ర అన్నారు. గత పాలకులు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని అని అన్నారు. కేవలం 20నెలలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటేడ్ స్కూల్, సబ్ జైల్, క్రీడస్థలం మచ్చుతునకగా నిలుస్తాయ న్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వంలో కొత్త రేషన్కార్డులు, సన్నబియ్య, సన్న వడ్లకు రూ500బొనస్, రుణామాపి, రైతు భరోసా, 200 ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి పథకాలను ప్రవేశపెట్టి పెద ప్రజల హృదయాలలో నిలిచారన్నారు. బిసిలకు 42శాతం, వర్గీకరణ, ఎస్సీల ఏ.బి, సి వర్గీకరణ లాంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. బిజేపి పాలిత రాష్ట్రలలో ఇవి జరుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు. జనహాత యాత్రను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోని విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కేఆర్ దిలిప్రోజ్, బొంపల్లి దేవేందర్రావు, పింగిలి వెంకట్రామిరెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి, మైన సురేష్, ఎద్దు సత్యనారాయణ, పిన్నింటి అనిల్రావు, కుందురు వెంకట్రెడ్డి, నరుకుడు వెంకటయ్య, జాటోత్ శ్రీనివాస్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.పర్యాటన వివరాలు...జానహిత పాద యాత్ర సోమవారం సాయంత్రం 4:30గంటలకు మార్కెట్ యార్డులో పాదయాత్ర ప్రారంభమై వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్నర్ మీ కోటింగ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జీ మీనక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్కుమార్గౌతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ల అధ్యక్షులు, తదితరులు పాల్గొననున్నాట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగురవేయాలి



## పరకాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మసూదన్ రెడ్డి

పరకాల ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగురవేయాలని పరకాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పరకాల మండలంలోని వెంకటాపురం, హైబోతుపల్లి లక్ష్మీపురం గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని గ్రామలలో ఇంటీ ఇంటీకి తిరుగుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరంగా చెప్పాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన గులాబీ జెండాను ఎగరవేయాలని కోరారు. కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రావు, మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్, కోరే రమేష్. శితరాసి సనత్ కుమార్ ఎరుకొండ శ్రీనివాస్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన హజ్రత్ సయ్యద్ షా బియాబాని కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలు



కాజీపేట ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య): మతసామరస్యానికి ప్రత్యేకత మూడు రోజులపాటు కనుల పండుగగా జరిగిన హజ్రత్ సయ్యద్ షా అబ్జాల్ బియాబాని కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి విచ్చేసిన భక్తులందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బియాబాని దర్గా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ఆరోగ్య శాఖ, ఫైర్ సిబ్బంది, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.7:58 ఇఖు, 24/8/2025 గ్బిట్చుఃజ్ఞుజూ క్యటఃటజ్టాజ్చిరుఖ ఖిఁయుడ్చి: కాజీపేట దర్గా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఇతర ఉన్నతాధికారులకు కుసురు పాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఐక్యత సదస్సు ద్వారా సమాజానికి శాంతి, సామరస్యమే ప్రధాన అంశమని ఉసురు భాష అన్నారు. కాజీపేట దర్గా ఉత్సవాలను విస్తృతంగా ప్రచారం చేసిన డిజిటల్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులకు ఖుస్రు పాషా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ యువజన సంఘం నేతలు



చిట్యాల, ఆగస్టు 24 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబ సభ్యులను ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం నేతలు పరామర్శించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటి అధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి, హోంగార్డ్ దేవేందర్ ల తండ్రి బుర్ర రాజయ్య మృతి చెందగా వారి కుమారులను పరామర్శించి రాజయ్య చిత్ర పటానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల అద్యక్షుడు జన్నె యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం పై ప్రత్యేక దృష్టి

**అంగన్వాడీలలో గర్భిణీలకు**

**పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా మోడల్ అంగన్వాడి**

**భవనానికి శంకుస్థాపన**

గణపురం రూరల్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం పై ప్రత్యేక దృష్టి సారించారని





భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.అన్నారు. మండలంలోని బుద్ధారం గ్రామంలో ఆదివారం జెన్ కో సీఎస్ఆర్ నిధులతో రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మోడల్ అంగన్వాడీ కేంద్ర భవనాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసిశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు అధికారులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది శాలువాలు కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు ఉన్నారు.

## పెన్షన్ దారుల మహా గర్జనను
# విజయవంతం చేయాలి

**లక్షలాదిగా తరలి రావాలి**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా**

**ఇన్చార్జ్ మడి పెల్లి శ్యాంబాబు మాదిగ**



భూపాలపల్లి టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య:పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని లక్షలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ మడి పెల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టౌన్ డబల్ బెడ్ రూమ్ 11వ వార్డు లో గర్జనకు రావాలని విజ్ఞప్తి చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ వికలాంగుల చేత పెన్షన్ దారుల మహా గర్జనకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంతడుపుల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ భూపాలపల్లి టౌన్ ఇంచార్జి నేరుపటి అశోక్ మాదిగ వికలాంగుల జిల్లా నాయకులు గణేష్ పల్లకొండ సమ్మయ్య బెంబేడి కార్తీక్ గాజుల సంధ్య సి కుమార్ దుర్గం శారద జాజి మల్లేశ్వరి మాతంగి విమల్ గుడి కొమ్ముల మానస వితంతువులు లోకాని రజిత మాతంగి రాజమ్మ నెరుపటి అశోక్ మాదిగ భూపాలపల్లి టౌన్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# యూరియా కోసం
# పట్టాదారు పాసుపుస్తకాల తో లైన్

పర్వతగిరి (ఆగస్టు 24 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు అని మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుక వ్యక్తం చేశారు. వేకువ జామునే రైతు వేదిక వద్ద లైన్లో చేరి పట్టాదారు పాస్ పుస్తకాలు.. అన్నదాతలకు అరిగోస తప్పడం లేదంటూ పలువురు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండల వ్యాప్తంగా తీవ్ర యూరియా కొరత. అధికార పార్టీ పూర్తి వైఫల్యం అంటూ ఎద్దేవా చేశారు.అధికార పార్టీ నాయకుల ప్రగడ్బాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు ఈ యూరియా తిప్పలు తప్పడం లేదని చెప్పడానికి ప్రత్యక్ష సాక్ష్యమే వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పట్టాదారు పాస్ పుస్తకాల లైన్ చూస్తే అర్థమవుతుంది. అన్నారు.గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యూరియా కొరత ఏర్పడుతుందంటే ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలంలో వారానికి ఒక్కసారైనా రైతులకు సరిపడా యూరియా నిల్వలు లేకుండా చేస్తున్నారని అధికారులపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు .గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఈ ప్రభుత్వంలోనే ఎలాంటి ఇబ్బందులు రైతులు ఎదుర్కోలేదు అని అన్నారు ఇది ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శమని అన్నారు. సామాన్య రైతాంగానికి





యూరియా కష్టాలు తప్ప.కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూరియా టోకెన్లు వ్యవసాయ అధికారులు ఇళ్లల్లోకి వెళ్లి ఇస్తున్నారని ఇదేం పద్ధతిని ఆరోపించారు. వచ్చేది 400 బస్తాలు అయితే రైతులు తిండిమాని చంటి పిల్లలతో వేకువజామునే వందలాది మంది రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు పడుతున్న దీనస్థితి అర్థం కావడం లేదా అని మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటోలకు పోజులే తప్ప.. రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని ఈ రెండు సంవత్సరాల కాలంలో చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులను గోసపెడుతున్న ప్రభుత్వ – గతంలో ఎన్నడూ లేనంతగా రైతులు యూరియా కోసం ప్రతిరోజు ఎప్పుడు ఎప్పుడు వస్తుందో అంటూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్ కి చెబుతే యూరియా బస్తాలు పొలం కాడికి వచ్చేవని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల దీన పరిస్థితిలోకి వెళ్లిపోయిందని ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం నేడు కండ్లకు కనపడేలా తెచ్చాడని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత




గూడూరు ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ మహమ్మద్ అలీ భార్య మున్నిసా బేగం అనారోగ్యంతో బాధపడుతుండగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చికిత్స నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు అందించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పూనం యాకయ్య, భూపతి శ్రీనివాస్, బత్తుల రామన్న, పబ్బోజు యాకా చారి, జున్నూరి వెంకన్న, బొల్లి సారయ్య, ధోనికల రమేష్, గడ్డం హరికృష్ణ, గోపగని రవి, ముల్కపురి సురేష్, ధారావత్ కీర్య, గుర్రం ప్రభాకర్, పూణెం పెద్ద వీరస్వామి, ధోనికల రామచంద్రు, మెరుగు కర్ణాకర్, పూనం సూరయ్య మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమలాపురం దర్గాలో ఘనంగా గంధం మహోత్సవం..



కేసముద్రం,ఆగస్టు 24: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని జమలాపురం దర్గాలో సూఫీ మత గురుమాత సయ్యదా సకీనా ఖాతూన్ రహమతుల్ల అలైహ 14వ,సూఫీ మత గురువు ఖాజా షా మొహమ్మద్ హసన్ నవాజ్ చిష్తి 4వ, గంధము మహోత్సవం శనివారం రాత్రి దర్గాలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు సూఫీ మత గురువు ముహమ్మద్ ఖాజా షా నసీరుద్దీన్ చిష్తి దర్గా పీఠాదిపతి ఇంటి నుండి తీసుకొని వచ్చి ఘనంగా సందల్ ముబారక్ ను సమాధిని గంధము తో అలంకరించారు.పీర్ నసీరుద్దీన్ చేత తహేలీలే ఫాతిహా,సలాములు,ఖురాన్ పఠనం,దువా చేశారు.అనంతరం భక్తులు భక్తి శ్రద్ధ లతో మాజి సకీనా వారి,పీర్ హసన్ నవాజ్ చిష్తి వారి మజార్లపై పూల చాదర్లు, గిల్లాఫ్లు సమర్పించి తమ మొక్కులను చెల్లించు కున్నారు.ఫాతిహా అనంతరం తెలంగాణ లోని భూపాలపల్లి, మంచిర్యాల, ఖమ్మం, వరంగల్,హన్మకొండ,మహబూబాబాద్, ఆదిలాబాద్,హైదరాబాద్ నుండి ఉత్సవాలకు హాజరైన వందమంది భక్తులకు లంగర్ (అన్నదానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజా ముద్దీన్ చిష్తి,వజీర్, యాకుబ్, ఫహీమ్, ఫయాజ్, షఫీ, జాని, గౌస్ ,షరీఫ్, వహీద్, లడ్డు, ముజు, ఆమీర్, ఖాజా, సాయిబాబా,రంజాన్, ఉపేందర్,నాగేష్,అర్షద్, కొంరెల్లి,నసీర్,నరసింహారావు, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ప్రత్యేక నోడల్ అధికారిగా డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్




కొత్తగూడ ఆగస్టు 24 (మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, ముల్కనూర్, గార్ల, గంగారం, గంధంపల్లి, కొత్తగూడ, గూడూరు (అయోధ్యపురం), కోమట్లగూడెం, తీగలవేణి ఆసుపత్రుల, పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య మిషన్ , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలు , పరిశీలన మరియు ఈ వర్షభావ పరితితుల్లో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశీలన తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించబడ్డ డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్,ఇంకా రాబోయే రోజుల్లో మున్ముందుకు ఈ గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మీ యొక్క సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# సీపీఐ అగ్ర నాయకులు సురవరంకు ఘన నివాళులు



మహబూబాబాద్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య) భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ)అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహంపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం శుక్రవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే.స్వర్గీయ సుధాకర్ రెడ్డి కోరిక మేరకు ఆయన భౌతికకాయాన్ని ఆదివారం గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు.దివంగత సుధాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిన ఎంపీ రవిచంద్ర గాంధీ వైద్య కళాశాల వద్ద ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, సీపీఐ శ్రేణులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# భాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



పాలకుర్తి ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామానికి చెందిన తండ రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం కూరగాయలునిత్యావసరాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం రాపాక స్వాతి నాగరాజు జన్మదిన సందర్భంగా సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్యా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు..



కేసముద్రం,ఆగస్టు 24: కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కు చెందిన బానోత్ పీర్యా నాయక్ మరణించగా ఆదివారం నిర్వహించిన అంత్యక్రియలలో గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని పీర్యా నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట మునికుంట్ల కన్నయ్య, వాంకుడోత్ భీల్యా నాయక్, గుగులోతు సురేష్, నరేష్, రాము,కీర్యా, విజయ్, వాంకుడోత్ రాజా నాయక్,రమేష్,మలిచెట్టి సురేష్ బుజ్జి, సరోజ పద్మ తదితరులు ఉన్నారు.

## సురవరంసుధాకర్ రెడ్డి ఆశలను కొనసాగిద్దాం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వరిపల్లి వెంకన్న



నెల్లికుదురు ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య) కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశలను ప్రతి ఒక్కరం కొనసాగించాలని వారి పల్లి వెంకన్న అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోసిపిఐ మండలకార్యదర్శి బైసా స్వామి ఉపాధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ తూటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూస్వాములకువ్యతిరేకంగాపోరాడిపేదలకోసంఎంతో త్యాగం చేసిన గొప్పవ్యక్తిసురేందర్ రెడ్డిఅని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి సాయుధ పోరాటంలో చిన్నతనంలోనే పాల్గొన్నవ్యక్తి అని ఆయన మృతిదేశానికి తీరనిలోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోతు బాలాజీనాయక్,పెరమాండ్ల గుట్టయ్య గౌడ్, కొత్తపల్లి రవి,ముంజంపల్లి వీరన్న, పెరుమాండ్ల బాబు, పెరుమాండ్లతిలక్ బాబు, చిర్ర సత్యనారాయణ, తూటివెంకటరెడ్డి, మాదరి ప్రశాంత్,జిలకరయాలాద్రి,దాసరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 45 సంవత్సరాల తర్వాత స్నేహితుల కలయిక



మహబూబాబాద్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ లోని ఆర్ సి ఫంక్షన్ హాల్లో నేతాజీ బడి 1980 ు 81 సంవత్సరం 5 వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,45 వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు అందరూ పాలుపంచుకోగా,ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు సుధాకర్ సార్ రావడం జరిగింది. పూర్వ విద్యార్థులందరూ గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులైన అతిఖ్, ఆరిఫ్, రమేష్,శ్రీధర్, చిన్న, అజీజ్ లు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి అందరిని ఒక దగ్గర చేర్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి ఎదుగుదలను ఎవరు అడ్డుకోలేరు

-వన్నం రామారావు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 24: దేశవ్యాప్తంగా బిజెపికి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీ పేరుతో వితండవాదం చేస్తుందని బయ్యారం మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారద్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ



- మండల ఐజేయూ కమిటీని ప్రత్యేకంగా అభినందించిన ఎస్ ఐ రాజ్ కుమార్

కొత్తగూడ ఆగస్టు 24 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన ఏంపెల్లి సందీప్ అనే యువకుడు అనారోగ్య కారణాలతో గత మూడు రోజుల క్రితం చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన సందీప్ కు గతేడాది వివాహం జరగగా నాలుగు నెలల అమ్మాయి ఉండగా సందీప్ దినసరి కూలీ వేతనం తో పాల ప్యాకెట్లను అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి. ఇటీవలే అనారోగ్యం రిత్య హనంకొండ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చేరగా చికిత్స పొందుతూ నాలుగు రోజుల కిందట మృతి చెందడం జరిగింది.కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్న సందీప్ లేకపోవడంతో కుటుంబం వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఇది దీన స్థితిని చూసి టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ మానవతా దృక్పథంతో, ఒక సామాజిక బాధ్యతతో స్పందించి సందీప్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు షేక్ సల్మాన్ పాషా ఆధ్వర్యంలో మండల కార్యవర్గం పక్షాన ఒక క్వింటన్ 25 కిలోలు బియ్యంను కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్ చేతుల మీదగా బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ%ౌ%జర్నలిస్టులు కేవలం వార్తలు రాసేవాళ్లు కాదు,ప్రజల కష్టాల్లో ముందుండి అండగా నిలిచే అక్షర యోధులు లని ఇలాంటి హృదయపూర్వక సేవా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని అన్నారు.సహాయం చేసిన జర్నలిస్టులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, దేసు వెంకటేశ్వర్లు,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి,రాకేష్, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, ఏజాజ్ అలీ, దేసు శ్రీనివాస్, బైరబోయిన అశోక్,దామర అశోక్, గ్రామ పెద్దలు,కంగాలనాగేశ్వరావు,గ్రామ పెద్దలు యువ నాయకుడు బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# జనగామ పట్టణ కురుమ సంఘం ఏకగ్రీవం

జనగామ టౌన్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణంలోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో జనగామ కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు మోటే లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షులు కంచె రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులుగా బాల్దే మల్లేశం, కార్యదర్శిగా జూకంటి శ్రీశైలం, కోశాధికారిగా కేమిడీ ఉపేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు బాల్దే మల్లేశం మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి చేసి, బీరప్ప స్వామి పండగ ఉత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్ద కురుమలు మోటే పర్వతాలు, మోటే శ్రీశైలం, మోట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జాయ మల్లేశం, కోపగ గౌరవాధ్యక్షులు కర్రె కృష్ణ,కోపా అధ్యక్షులు కడకంచి మధుసూదన్ కోపా కార్యదర్శి మంత్రి శ్రీశైలం, కోపా కోశాధికారి ఎంద్రు వైకుంఠం, మాజీ కౌన్సిలర్ కర్రె శ్రీను, బాల్దే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడ మండల మెపా అధ్యక్షులు అల్లాడి రాజుకు పితృ వియోగం

**- నివాళులు అర్పించి పరామర్శించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్,ముదిరాజ్**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ & జిల్లా నాయకులు**



కొత్తగూడ ఆగస్టు 24 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం, లోని వేలుబెల్లి గ్రామానికి చెందిన మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) కొత్తగూడ మండల అధ్యక్షులు అల్లాడి రాజు ముదిరాజ్ తండ్రి అల్లాడి ఎల్లయ్య ముదిరాజ్ అనారోగ్య రీత్యా అకాల మరణం చెందడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్, ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ద్వారా విషయం తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ & వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ లతో పాటు స్థానిక మండల నాయకులతో కలసి వేలుబెల్లికివెళ్ళిమృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అల్లాడి రాజు ను వారి కుటుంబ సభ్యులు కమలమ్మ,రేణుక, సుజాత ,శ్రీజ, మిన్ను, సంజయ్ లనిప రామర్శిం చారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజ్ కుటుంబాలకు మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందని, ఎక్కడ కష్టం వచ్చినా అక్కడ మెపా సభ్యులు ముందుంటారని అన్నారు. నిన్న రాత్రి వరంగల్ యం జి ఎమ్ కి వెళ్ళి అక్కడి విషయాలు ఆరాతీసి అధికారులకు వివరించడం జరిగిందన్నారు.

అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ..జాతి బిడ్డల ఐక్యత కోసం మెపా కృషి చేస్తుందని,అల్లాడి రాజు చేపట్టే సేవా కార్యక్రమాలు కొనియాడారు. కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,నల్లబెల్లి మండల అధ్యక్షులు గూబ రాజు, కాట శ్రీను,కాట లక్ష్మీ నారాయణ, స్వామి,కొక్కు సాంబయ్య,కాట వెంకన్న, కొక్కు సంపత్, కీసరీ ఐలయ్య,కొక్కు రామ్ నారాయణ,పెండ్యాల రాజు, దేవేందర్,అల్లాడి యాకయ్య, సాంబయ్య,కొక్కు సంపత్, ఉప్పరీ కనకయ్య, దోణబోయిన అనిల్, కృష్ణ,సందీప్,నారబోయిన సోమన్న,తాడేబోయిన రామ్ చందర్,చెన్నూరీ మొగిలి, రవి,రాజు,తాడేబోయిన ప్రభాకర్,అశోక్, బ్రహ్మం, బుచ్చయ్య యాకన్న, శ్రీకాంత్ లతో పాటు మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**గులాబీ గూటికి చేరిన మాజీ సర్పంచ్**

**పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్**

**కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి**



పెద్దవంగర, ఆగస్టు 24, (సూర్య న్యూస్) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిశా నిర్దేశం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మండలంలో అన్ని సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, ప్రజలందరూ బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని మన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఇక నమ్మి మోసపోవద్దని పాలకుర్తి నియోజకవర్గంలో పెద్దవంగర మండలంలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఎమ్మెల్యే పనితీరు ఉన్నదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే తేడా లేకుండా సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వంలోకి వచ్చారని- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి.. ఇరవై ఏండ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని,- దొంగ హామీలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని,కాంగ్రెస్ హయాంలో యూరియాకు కొరత ఏర్పడి, యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,ముఖ్య నాయకులు రామచంద్రయ్య శర్మ, గాంధీ నాయక్, శ్రీరామ్ సంజయ్ శ్రీరాం సుధీర్, సునీల్ రెడ్డి, తొర్రూర్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, సోమనరసింహారెడ్డి, ఎం శ్రీనివాస్, కుమారస్వామి, ఉశయ్య, యాకన్నా, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



డోర్నకల్ ఆగష్టు24: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ పట్టణ కేంద్రంలో రతన్ సింగ్ సత్యవతిరాథోడ్ డ్రైవర్ నూతన గృహప్రవేశం ఆదివారం డోర్నకల్ లో జరిగింది. ఈ నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు సత్యవతి రాథోడ్ వారి కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ ఇంటికి విచ్చేసిన సత్యవతి రాథోడ్ ను పట్టువస్త్రాలతో కుటుంబ సభ్యులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన్యు ప్యాట్నీ, మాదరబోయిన. భద్రం, మధు, పస్రం, బొడ.శ్రీను, చంటి,గౌస్, ఐక్యరాజ్ పాల్గొన్నారు

## యోగా శిక్షకుడి పై చర్యలేవి..!

**- అదనపు కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**




భీమదేవరపల్లి, ఆగస్టు 24(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ హెూమియో వైద్యశాలలో యోగ శిక్షకుడు సురేష్ తన విధులకు గైర్హాజర్ అవుతున్నారనే ఆరోపణలు రావడంతో ఇటీవల హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సురేష్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి మూడు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీనిపై హెూమియో వైద్యాధికారిని డా. సరితను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పుకొచ్చారు. ఆయుష్ అధికారులు అదనపు కలెక్టర్ ఆదేశాలు కూడా బేఖాతర్ చేయడమేంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయుష్ అధికారుల అండతోనే యోగా శిక్షకుడు విధులకు డుమ్మా కొడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ప్రస్తుత యోగ శిక్షకుడిని తొలగించి స్థానికులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత..




మహబూబాబాద్ ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య) తేజావత్ గణేష్ అనే వ్యక్తి ఫిబ్రవరి 15 వ తారీఖున తానంచెర్ల నుండి మహబూబాబాద్ రూ రల్ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామం కి రాగా తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మహిళా కానిస్టేబుల్ వి.ఉమ సెల్ ఫోన్ ను ట్రేస్ చేయగా శనివారం మహబూబాబాద్ రూరల్ ఎస్సై కె .రవి కిరణ్ ఆధ్వర్యంలో ఫిర్యాదుదారునికి సెల్ ఫోన్ అప్పగించారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్‌యస్‌లో చేరిక






## - కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి ఆగస్టు 24 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వం లోకి వచ్చిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని దర్దపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశం జరిగింది.దర్ధపల్లి మాజీ ఎంపీటీసీ సిద్ధం యుగేందర్, ఎల్ల రాయిని తొర్రూర్ సొసైటీవైస్ చైర్మన్ భూక్య రాందాన్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు తాడిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.యస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇరవై ఏండ్ల అభివృద్ధి వెనక్కు పోయిందని ఆయన అన్నారు.దొంగ హామీలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు.కాంగ్రెస్ హయాంలో యూరియాకు కొరత,యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు.రైతులకు రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ఉన్నా కూడా అధికార పార్టీని వదిలి టిఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేలా నాయకులు కార్యకర్తలు కష్టపడాలని ఆయన కోరారు.అనంతరం దర్దేపల్లి , చీమలబాయి తండా ,మంచుప్పుల,శాతపురం దుబ్బ తండ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సుమారుగా 250 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.వారికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జి సి సి మాజీ చైర్మన్ దారవత్ మోహన్ గాంధీ నాయక్, పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,ఇమ్మడి ప్రకాష్,తాడేం రవి, కత్తి సైదులు,ఘనపురం సురేష్,బానోత్ మహేందర్ నాయక్, లాకావత్ వెంకట్ నాయక్, లాకావత్ సురేష్ నాయక్, కొల నారాయణ, కీర్తి రాజ్ కమల్, ఉప్పల సాయి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ





హసన్పర్తి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా హసన్పర్తి 66వ డివిజన్ కి చెందిన శీలం రాజేశ్వరి అనారోగ్యంతో రెనోవా భాను హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి రైతులు ఆందోళన చెందవద్దు



## - మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి.ఆగస్టు 24,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో ఆయా మండలాల్లో యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విజయ నిర్మల మాట్లాడారు. జిల్లాలో వానాకాలం, పంట కాలానికి ఏప్రిల్ నుంచి ఆగస్టు నాటికి జిల్లాలో మూడు లక్షల 60 వేల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేయడం జరిగిందనితెలిపారు.పంటలకు కావలసిన యూరియా కు సంబంధించి ఇప్పటివరకు సుమారు 22 వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు సరఫరా జరిగిందని అన్నారు. ముఖ్యపంటల్లో పత్తి, వరి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా ఉన్నాయని ఈ పంటలకు రైతులు ఎక్కువగా యూరియా వినియోగిస్తున్నారని తెలిపారు.జిల్లాలో ఆదివారం సుమారు 15 సెంటర్లలో 88 టన్నులు యూరియా విక్రయం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఇఫ్కో కంపెనీకి సంబంధించిన 200 మెటెక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు.సోమవారం మరొక 200.టన్నుల ఆర్సీఎఫ్ కంపెనీ యూరియా అందుబాటులో ఉంటుందని అన్నారు.రైతులకు కావాల్సిన మేరకే యూరియా కొనుగోలు చేసి పంటలకు అందించాల్సిందిగా కోరారు. ఆయా మండల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా మండలాలకు వచ్చే యూరియా వివరాలను మీకు తెలియపరుస్తారని చెప్పారు. రైతులు ఎవరూ కూడా మండలాలకు వచ్చి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, కొత్తగూడా మండలంలో 30 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల సూచనలు ఆదేశాల మేరకులిజిల్లాలో ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నియమించి ప్రత్యేకంగా యూరియా పంపిణీ పై పారదర్శకంగా రైతులకు అందజేయుటకు అధికారులు ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించడం జరుగుతుందని అన్నారు.జిల్లాస్థాయిలో మానిటరింగ్ చేస్తూ వచ్చిన యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

# ఈ మధ్య మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



ఆత్మకూరు ఆగస్టు 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని కామారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన ఎలాగొండ సూరమ్మ, లక్కాకుల కమలమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకుంటానని, వారికి ఏ ఆపద వచ్చిన నేను అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ కాంతల కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సావురే కమల రాజేశ్వరరావు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ కాసర్ల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మందపెల్లి మమత రవీందర్, బిఆర్ఎస్ నాయకులు కిషన్ రెడ్డి, తోట రాజేందర్,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు ఆగస్టు 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి రాజేష్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1996-97 బ్యాచ్, కి చెందిన పూర్వ విద్యార్థులు రాజేష్ కుటుంబాన్ని సందర్శించి అంతిమ దహన సంస్కారాలకు అయినా ఖర్చులకు ముందుండి వారే నిర్వహించారు. ఆర్థికంగా దీనస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారంఅందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు మేడిపల్లి రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అడదండగా ఉంటామని, తమ తోటి మిత్రులకు ఏ ఆపద వచ్చిన మేము వెంట ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాను

## - పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు ఆగస్టు 24, మేజర్ న్యూస్ (సూర్య): పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీధర్ ను ఆదివారం పరామర్శించారు.తన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

**మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి**
**మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది**
**మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణమునకు శంకుస్థాపన కార్యక్రమంలో**
**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**
**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**





ఆత్మకూరు ఆగస్టు 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ 2024బి25 20లక్షల రూపాయలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణమునకు వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహిళల సంక్షేమం మరియు మహిళ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో, కృతనిశ్చయంతో ముందుకు సాగుతోంది అన్నారు.మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ బి. నిర్మల ,మండల తహసిల్దార్ ఎన్ .జగన్ మోహన్ రెడ్డి ,మండల పంచాయతీ అధికారి విమల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు ,అంబటి రాజస్వామి ,మాజీ ఎంపీటీసీల ఫోరం వరుణ్ గాంధీ, మాజీ సర్పంచులు కంచ రవికుమార్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ముద్దం సాంబయ్య, ఎనకతల రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ చిరు ఎండి బాబు మియా, కాంగ్రెస్ నాయకులు ఎన్.రాజు, ముద్దం కృష్ణంరాజు, ఆత్మకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తణుగుల సందీప్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మండల ప్రచార కార్యదర్శులు గ్రామ ప్రచార కార్యదర్శులు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కురవి ఆగస్టు 24,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండల ఆంధ్రజ్యోతి పాత్రికేయులు ఆమెడ శ్రీధర్ తండ్రి సిపిఎం సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు .విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారిని ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోగల కార్తిక్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్యస్థితి గతులను తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ,డాక్టర్ నెహ్రూ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ ,మండల సీనియర్ నాయకులు బండియతి రాజ్ తదితరులున్నారు.

# కమ్యూనిస్టు నాయకుడు సీతారాం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్



నెల్లికుదురు ఆగస్టు 24 మేజర్ న్యూస్(సూర్య) మం డలంలోని బంజర గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ నెలకుర్తి వెంకటరెడ్డి తండ్రి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు నెలకూర్తి సీతారాం ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం బంజరగ్రామ ఉపసర్పంచ్ చిర్రసురేందర్ రెడ్డి సీతారాం కుటుంబాన్ని పరామర్శించి,( పగఢ సానుభూతి తెలిపారు.వారి వెంటవెంకటట్ రెడ్డి,సుధాకర్, గుండెపాక నరసయ్య తదితరులు ఉన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి.ఆగస్టు 24,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండల కేంద్రాలు, క్షేత్రస్థాయిలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం లో నిమగ్నమై ఉండడం వలన నేడు ప్రజావాణి నిర్వహించడం లేదని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ప్రకటనను గమనించి సోమవారం దరఖాస్తులతో కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ కోరారు.